

# ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 02, జులై 2023 8 పేజీలు


## జిల్లాలో సజావుగా సాగిన గ్రూప్-4 పరీక్షలు

-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

జిల్లాలో గ్రూప్-4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగాయని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు.




కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న జర్నలిస్టులు

2లో...

## జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో రాయితీ కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల్లో వంద శాతం రాయితీ కల్పించాలి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ జిలాళ్లు కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావును కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులతో కలిసి ఆయనకు వినతి పత్రం అంద జేశారు.



- భానుడు భగ్గుమంటు న్నాడు వరుణ దేవుడు కరుణించడం లేదు
- వర్షాలు పడక డబ్బాతో పత్తికి నీళ్లు పోస్తున్న రైతు
- కన్నీళ్లతో వినూత్న ప్రయాత్నాలు చేస్తున్న రైతన్నలు

వివరాలు 2 లో..

## వరుణుడు కరుణించేనా



ఆదిలాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో వర్షాకాలం అంటేనే పంటల పండగ కాలమని పేరుగాంచింది కానీ ఈ సంవత్సరం చూస్తుంటే వర్షాలు సరిగ్గా కురవక రైతన్నలు పెట్టిన పంటలను చూస్తూ వర్షాలు పడక ఆకాశం వైపు వర్షపు చినుకు కోసం చకోర పక్షిలా ప్రతి రోజు ఎదురు చూడ్డమే పనిగా పెట్టుకున్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన ఒ రైతు తన పంట పొలంలో గీ పది రోజుల కొందటత కురిసన కాస్త వర్షానికి పత్తి విత్తనాలను పెట్టుకున్నారు. ఆ తరువాత వారం పాటు వర్షాలు లేక దుప్పటి తడుపు వర్షాలు పడుతూ పోతూ మొలకలు చిన్న చిన్నగా మొలకెత్తిన గత వారం నుంచి ....

## ప్రజలకు చేరువలో తెలంగాణ... డయాగ్నొస్టిక్ డిస్టిక్ హబ్



2లో...



రాష్ట్ర ఆర్థిక, వైద్య-ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

ప్రజలకు అత్యంత చేరువలో తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్టిక్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య-ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌ను శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ టి. భానుప్రసాద్ రావు, టి.ఎస్.ఎం.ఐ.టి.సి.చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ శేత్వా మహంతి, వైద్య విధాన పరిషత్ కమీషనర్ డా.అజయ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్య-ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 8 పాథాలజీ 16 రేడియాలజి, డయాలసిస్ కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్విరామంగా కృషి చేస్తున్న వైద్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఈవీఎం, వీవీప్యాట్, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఈవీఎం, వీవీప్యాట్, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం రోజు అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఈవీఎం, వీవీప్యాట్ మిషన్‌ల మొదటి విడత చెకింగ్ పనులను పర్యవేక్షించారు.

2 లో..

# ప్రజలకు చేరువలో తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్ట్రిక్ హబ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ దవాఖానకు వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం డయాగ్నొస్టిక్ హబ్‌ను ఏర్పాటు చేసి 134 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. గతంలో 57 రకాల పరీక్షలు ఉచితంగా అందిం చామని, శనివారం నుంచి అనీమియా, యాంటి బ్యాక్టీరియల్ టెస్ట్, హర్మోనల్ టెస్ట్, క్యాన్సర్ పరీక్షలు, తలసేమియా, ఇమ్యూనోహిస్టోకెమిస్ట్రీ, హెచ్.ఐ.వి. టెసన్ట, వైరల్ లోడ్ టెస్ట్ వంటి వ్యాధులను గుర్తించే 77 పరీక్షలు అదనంగా అందించడం జరుగుతుందని తెలిపారు. డయాగ్నస్టిక్ హబ్ ద్వారా 24 గంటలలో రోగులకు, వైద్యులకు సెల్‌ఫోన్ ద్వారా పరీక్ష ఫలితాలు అందిస్తామని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, బస్తీ దవాఖనాకు డయాగ్నస్టిక్ హబ్ మ్యాప్ చేయడం జరిగిందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తీ దవాఖానలో సేకరించే పరీక్ష నమూనాలు జిల్లా కేంద్రంలో డయాగ్నస్టిక్ హబ్‌కు తరలించేందకు వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌లో నాణ్యమైన పరికరాలు వినియోగిస్తున్నామని, ప్రతి డయాగ్నస్టిక్ హబ్ ఎన్.ఏ.బి.హెచ్ అక్రిడిటేషన్ లభించిందని, రాష్ట్రంలో దయాడ్నస్టిక్ హబ్ ద్వారా 1 కోటి 11 లక్షల మందికి 10 కోట్ల 40 లక్షల పరీక్షలు నిర్వహించడం జరిగిందని, వ్యాధి నిర్ధారణ చేయడం వల్ల వేగవంతంగా చికిత్స





అందించడం సులభం అవుతుందని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన దయాగ్నస్టిక్ హబ్‌లో అందించే 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందించడం జరుగుతుందని, ఈ విషయమై జిల్లా కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించి సేవలు వినియో గించుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలని తెలిపారు. ప్రతి జిల్లాలో గర్భిణిఉల కోసం అల్ట్రాసౌండ్, టిఫా స్కాన్ అందుబాటులో ఉంచామని, గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి.చెక్ అప్ సమయంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందుతుందో లేదో పర్యవేక్షించాలని, ప్రభుత్వ చర్యల కారణంగా ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య 30 నుంచి 70 శాతానికి పెరిగిందని తెలిపారు. రేడియాలజి ల్యాబ్‌లో మామ్మోగ్రామ్ వద్ద మహిళా ఆపరేటర్ మాత్రమే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని, మహిళలు విస్త్రతంగా వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎ.ఎన్.ఎం. ఉపకేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వాటిని త్వరగా పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రజలకు చేరువలో జిల్లా కేంద్రంలో 1 కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో తెలంగాణ డయాగ్నొస్టిక్ డిస్టిక్ హబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా జిల్లాలో డయాగ్నొస్టిక్ హబ్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, ఇంతకు ముందు 57 రకాల పరీక్షలను నిర్వహించడం జరిగేదని, ఇప్పుడు హబ్ ద్వారా 134 రకాల పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు. రేడియాలజీ, పాథాలజీ ల్యాబ్స్, రక్త, మూత్ర పరీక్షలు, ఎక్స్, అన్ని పరీక్షలను ఉచితంగా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలుపుకొని 5వాహనాలు ఏర్పాటు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన రక్త నమూనాలను తీసుకొచ్చి డయాగ్నొస్టిక్ హబ్‌లో పరీక్షించడం జరుగుతుందని, పరీక్షలను సాధ్యమైనంత త్వరగా నిర్వహించి సంబంధిత వ్యక్తుల వివరాలతో ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 24 గంటలలోగా పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా వైద్య-ఆరోగ్య శాఖ అధికారి డా.జి.సి సుబ్బారాయుడు, వార్డు కౌన్సిలర్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరుణుడు కరుణించేనా!

ఆదిలాబాద్, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో వర్షాకాలం అంటేనే పంటల పండగ కాలమని పేరుగాంచింది కానీ ఈ సంవత్సరం చూస్తుంటే వర్షాలు సరిగ్గా కురవక రైతన్నలు పెట్టిన పంటలను చూస్తూ వర్షాలు పడక ఆకాశం వైపు వర్షపు చినుకు కోసం చకోర పక్షీలా ప్రతి రోజు ఎదురు చూడ్డమే పనిగా పెట్టుకున్నారు. తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన ఒ రైతు తన పంట పొలంలో గీ పది రోజుల కొందటత కురిసన కాస్త వర్షానికి పత్తి విత్తనాలను పెట్టుకున్నారు. ఆ తరువాత వారం పాటు వర్షాలు లేక దుప్పటి తడుపు వర్షాలు పడుతూ పోతూ మొలకలు చిన్న చిన్నగా మొలకెత్తిన గత వారం నుంచి అయితే చిన్న వర్షపు చుక్క కూడా లేకపోవడంతో పొలంలో నేలంగా పగుళ్ళు తేలుతున్నాయి. అందులోంచి ఏదో అంతంత మాత్రం మొలకెత్తిన మొక్కలను చూస్తు కన్నీళ్లు పెట్టుకున్న ఆ రైతు వినూత్న ప్రయత్నం చేస్తూ రైతు పక్క చేనులో ఓ డ్రంబు లాంటిది నింపుకొని నీళ్ల బిందెతో ఒక డబ్బాతో నీళ్లను పోస్తూ ఆ మొక్కను కాపాడ్డానికి ఎన్నో కష్టాలు పడుతూన్నరు. వర్షాలు కురవక బాధలు పడుతున్న రైతన్నలు ఇలాంటి కష్టాలు ఇంకెన్ని పడాల్సి వస్తుందో, అటు భానుడు బగ్గు మంటున్నాడు వరుణ దేవుడు మాత్రం కనికరిస్తలేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న వర్షాలకు విత్తనాలు పెట్టుకొని రైతులు ఈ వర్షాలు పడక కొన్ని చేన్లలో మొలకలు కూడా ఎత్తకుండానే భూమిలోనే ఆ విత్తనాలు కనుమరుగైపోయాయి మొలకెత్తిన మొక్కలు సైతం ఎండుతూన్నయి. వారం నుంచి వర్షపు చినుకులు లేక పొలాలన్ని ఎండవేడికి ఎండిపోతు రైతులను కంటతడి



పెట్టిస్తుఆన్నయి. వరుణ దేవుడు ఇప్పటికైనా కరుణిస్తాడో లేదో వేచి చూడాల్సిందే.

# జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో రాయితీ కల్పించాలి

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల్లో వంద శాతం రాయితీ కల్పించాలి టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ జిలాళ్ల కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావును కోరారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జర్నలిస్టులతో కలిసి ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే(ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహెమాన్ మాట్లాడుతూ గతంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో వంద శాతం రాయితీ కల్పించడం జరిగిందని ఈ విద్యా సంవత్సరానికి కూడా రాయితీ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో రెండో విడత అక్రిడేషన్లు పెండింగ్ ఉన్నాయని ఇప్పటికే ఆలస్యం అయిందని దీంతో జర్నలిస్టులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనేరెండో విడత అక్రిడేషన్లు జారీ చేయాలని కోరారు. అదే విధంగా వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని కోరా రు. జిల్లా కలెక్టర్ స్పందించి 15 రోజుల్లో పెండింగ్ ఉన్న అక్రిడేషన్ కార్డు జారీ చేసే విధంగా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడ బ్ల్యూజే(ఐజేయూ)జిల్లా కోశాధికారి అడప సతీష్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవునూరి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి, శ్రీనివాస్, సంఘం జిల్లా నాయకులు సరేష్‌చారి, మిలీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం, వీవీప్యాట్, స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటి పేజి తరువాయి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని నూతన సమీకృత కలెక్టర్ కార్యాలయ సమీపంలో గల ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి శనివారం రోజు అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఈవీఎం, వీవీప్యాట్ మిషన్‌ల మొదటి విడత చెకింగ్ పనులను పర్యవేక్షించారు. ఈవీఎం, వీవీప్యాట్ మిషన్ల స్ట్రాంగ్ రూమ్ పటిష్ట భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈవీఎం, వీవీప్యాట్‌ల స్ట్రాంగ్ రూమ్ వద్ద గట్టి బందోబస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**- గ్రూప్ 4 పరీక్ష స్ట్రాంగ్ రూమ్ పరిశీలన...**

నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గ్రూప్4 పరీక్ష స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీంధర్‌రెడ్డికి పలు సూచనలు, సలహాలు అందజేశారు. పటిష్టమైన బందోబస్తు మద్య గ్రూప్ 4 పరీక్షను ప్రశాంతంగా నిర్వహించేలా చూడాలని పేర్కొన్నారు.

## జిల్లాలో సజావుగా సాగిన గ్రూప్-4 పరీక్షలు

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** జిల్లాలో గ్రూప్-4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగాయని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రి కళాశాల, గర్మిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్-4 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా వైద్య శిబిరాలు తదితర అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 27వేల 801 అభ్యర్థులు పరీక్ష వ్రాసేందుకు 94 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కాగా శనివారం రోజున జరిగిన పరీక్షలకు 82.4 శాతంతో 22వేల 914 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వాచ్చరించారు.

## అల్గునూర్‌లో ఘనంగా బోనాల పండుగ

**- బోనమెత్తిన కార్పోరేటర్ సల్ల శారద రవీందర్..**

తిమ్మాపూర్ ప్రభాత వార్త:

కరీంనగర్ కార్పోరేషన్ పరిధి లోని ఎనిమిదవ డివిజన్ అల్గు నూర్‌లో తమ కుల దైవమైన పెద్దమ్మకు ముదిరాజ్‌ల ఆద్వ ర్యంలో ఘనంగా బోనాల పండుగా సంబరంగా నిర్వహించారు. ఇంటికో బోనంతో ఆల యానికి బయలు దేరారు.సంఘం నాయకులు సిల్ల రాములు ఇంట్లో కార్పోరేటర్ సల్ల శారద ఎత్తుకొని వేడుకగా ప్రారంబించగా ముదిరాజ్ కులస్తులు డప్పుచప్పుల్లతో డీజే సౌండ్స్ నడుమ ఆలయానికి ర్యాలీగా వెళ్లారు.ఆదివారం ఆలయంలో పెద్దమ్మ పట్నం వేడుక కన్నుల పండగా జరుగ నుండగా,పలువురు ప్రముఖులు పాల్గోని,అమ్మవారిని దర్శించుకోనున్నట్లుగా అద్యక్షుడు సిల్ల రాములు తెలిపారు.

# ప్రశాంతంగా గ్రూప్4 పరీక్ష

**- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన**

**జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ గ్రూప్-4 పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగిందని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శనివారం రోజు ఖానాపూర్‌లో జరిగిన టిఎస్పీఎస్సీ గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాలను పరిశీలించి అభ్యర్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. జిల్లాలో ఏర్పాటుచేసిన 54 పరీక్ష కేంద్రాలలో మొత్తం 15474 మంది అభ్యర్థులకు గాను ఉదయం 13135 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 2339 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, 84.88 శాతం హాజరయ్యారని తెలిపారు. మధ్యాహ్నం 13093 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకాగా 2381 మంది గైర్హాజరయ్యారని, 84.61 శాతం హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు.




# జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

భైంసా పట్టణంలోని వార్డు నెంబర్ 7లో డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిభిరంను నిర్వహించారు. ప్రముఖ వైద్యులు భీష్మ పితామహుడు డాక్టర్ దేవెంధర్‌రెడ్డి, డాక్టర్ కుమార్ యాదవ్, కౌన్సిలర్ అనిత బాలాజీ సూత్రవే చేతుల మీదుగా మొక్కలు నాటి హరితహారం నిర్వహించి ప్రజలకు వైద్యం అందించి, ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. డాక్టర్ దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఉర్వ్యసనాలు మాని మంచి ఆహారం తీసుకోవాలని అన్నారు. వార్డు కౌన్సిలర్ అనితా బాలాజీ సూత్రవే మాట్లాడుతూ వైద్యుల పర్యవేక్షణలో మనమందరం ఆరోగ్యంగా ఉండాలని, వైద్యుల సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. అందరికి ఆదర్శం సమాజ సేవలో ముందుండి మనందరికి మంచి మార్గదర్శకులు డాక్టర్ నగేష్ అని అన్నారు. అనంతరం డాక్టర్ నగేష్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మన



ఆరోగ్యం మంచి ఆహారం తీసుకోవడం వల్ల కలుగుతుందని, ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటిస్తే మంచిగా ఉంటామని అన్నారు. గురుకృప వొకేషనల్ గోకుల్ నగర్ సమాజ సేవలు ముందుండి అందరికి ఆదర్శంగా డాక్టర్ రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ డాక్టర్లకు ప్రత్యేకమైన రోజు జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహిస్తున్నామని, ప్రతీ ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నారు. డాక్టర్లు ముత్యంరెడ్డి, అర్జున్, మహిపాల్, మనోజ్, చంద్రవేఖర్‌లు ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ కుమార్‌యాదవ్ వైద్యులందరికి జాతీయ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ 7 పెద్దలు ఆమోద రాజన్న, గాలి రాజన్న, గంగాధర్, డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు, జానకీరామ్ పటేల్, గోపాల్, కాలనీ పెద్దలందరూ పాల్గొన్నారు.

# మంచిర్యాల చౌరస్తాలో నాలుగువైపుల బస్ షెల్టర్‌లు ఏర్పాటుచేస్తాం

**- మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తా శివాజీ చౌక్‌లో శనివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహకారంతో మంచిర్యాల చౌరస్తా శివాజీ చౌక్‌లో ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు నాలుగు వైపుల బస్ షెల్టర్‌లను ఏర్పాటుకు కృషిచేస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్ నందు భైంసావెపు



వెళ్తున్న వాహనాల వల్ల భైంసా స్టాప్, అపోలో ఫార్మసీ వద్ద ట్రాఫిక్ పరంగా ప్రయాణీకులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని తాము ట్రాఫిక్ ఎస్సైలు రావుల దేవెంధర్‌రెడ్డి, కందుల రాజశేఖర్, డిపో మేనేజర్ సాయన్నలతో కలిసి శివాజీ చౌక్ ప్రాంతంలో పర్యటించామన్నారు. అపోలో ఫార్మసీ వద్ద భైంసావెళ్లే వాహనాలకు బస్‌స్టాఫ్ అక్కడే ఉండడంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. కావున బస్టాఫ్‌ను అక్కడి నుంచి కొద్దిగా ముందుకు ఏర్పాటు చేసి , ఫుట్‌పాత్ సగభాగం తొలగించి ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా బస్‌స్టాఫ్ ప్రాంతంలో రోడ్డు వెడల్పు చేస్తామన్నారు. ఇందులో ఆర్టీసీ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

వర్షాకాలం సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో ఉన్న జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై వినోద్‌రెడ్డి మండల వైద్యాధికారి డాక్టర్ హరీష్‌ను సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరగా డాక్టర్ హరీష్ వెంటనే స్పందించి విద్యార్థులకు వర్షాకాలం సీజనల్ వ్యాధులపై క్లుప్తంగా అవగాహన కల్పించారు. మట్టిలో ఎక్కువ ఆడుకోవద్దని, తినేటప్పుడు ముందుగా శుభ్రంగా చేతులను కడుక్కోవాలని, జలుబు, దగ్గు, జ్వరం ఎటువంటిది వచ్చిన దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి వెళ్లి వైద్యులను కలిసి నొప్పుల గురించి వివరించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వినోద్‌రెడ్డి, అజయ్, రాజేందర్, మురళీధర్, రాకేష్, నగేష్, రవీందర్, కుమార్, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త

# నందిగుండం దుర్గామాత ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



నిర్మల్ పట్టణంలోని నందిగుండం దుర్గామాత ఆలయంలో శనివారం రోజు నుంచి గురుపౌర్ణమి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు కొండాజి వెంకటాచార్యులు దంపతులను బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ పూలమాలవేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం దుర్గామాత ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు, సత్సంగం నిర్వహించి గురుపౌర్ణమి సందర్భంగా గురువుకు ఉన్న విశిష్టతనఉ భక్తులకు తెలియజేయడం జరిగింది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, రోగులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ అన్నారు. శనివారం రోజు ఆయన నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిసరాలను, అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగడానికి మంచినీరు లేక ప్రైవేటు కిరాణా దుకాణాల్లో కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిగా లేవని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బెడ్లపైన బెడ్‌షీట్ లేక, గంటల తరబడి పేషెంట్ వేచి ఉండే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ పరంగా సిటీ స్కాన్‌లేక ఇదే ఆసుపత్రిలో సీటి స్కాన్ ప్రైవేటు వ్యక్తుల చేత సూచించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వ అధికారిని వెంటనే నియమించాలని, వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని, ఈ సమస్యలన్నిటింని వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనియెడల అన్ని సంఘాల నాయకులతో ఆందోళనలు చేపడుతామని అధికారులకు హెచ్చరించారు.



# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు

నస్పూర్, ప్రభాతవార్త

శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-8 డిస్పెన్సరీలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రక్త దాతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ భారతదేశంలో డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ ఆరోగ్య రంగానికి చేసిన సేవలకు గాను జూలై 01,1991న మొదటిసారిగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకున్నట్లు తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియా నుంచి ఉత్తమ డాక్టర్‌గా ఎన్నికైన డాక్టర్ మురళీధర్, 50వ సారి రక్తదానం చేసిన వృత్తి శిక్షణ కేంద్రం శిక్షకులు రాజ్ కుమార్‌లను జీయం ఘనంగా సన్మానించారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, సింగరేణి సంస్థ యువ కిరణాలతో కళకళలాడుతుందని, రక్తదానం చేసిన ప్రతి




ఒక్కరు అభినందనీయులని అన్నారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఈ ఏడాది 18 రక్తదాన శిబిరాలు నిర్వహించి, 720 యూనిట్ల రక్తం రెడ్ క్రాస్ సొసైటీకి అందజేయడం జరిగిందన్నారు. సేకరించిన రక్తాన్ని తలసేమియా వ్యాధి గ్రస్తులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, క్యాన్సర్ వ్యాధి గ్రస్తులు, గర్భిణీ స్త్రీలు, ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. కంపెనీ ఉత్పత్తితో పాటు సామాజిక సేవలో కూడా ముందుంటుందని అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు అబ్దుల్ ఖధీర్, ఎజీయం ఫైనాన్స్ మురళీధర్, అధికారుల సంఘం సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఏవీ రెడ్డి, డిజియం పర్సనల్ అరవింద రావు, క్వాలిటీ మేనేజర్ కె.వెంకటేశ్వర్



రెడ్డి, ఎంవీటిసి మేనేజర్ రామారావు, డాక్టర్లు వేదవ్యాస్, డాక్టర్ లోకనాథ్ రెడ్డి, డాక్టర్ స్వప్న, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్న బెల్లంపల్లి చిన్నోడు

బెల్లంపల్లి, ప్రభాతవార్త




ఈ నెల 9న హైదరాబాద్‌లో మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ప్రోత్సాహక సంస్థ సౌజన్యంతో ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ హాల్‌లో జరగబోయే భారతీయ నృత్యోత్సవాలకు అవార్డ్‌కు బెల్లంపల్లికి చెందిన మహమ్మద్ అయాన్ తాజ్ కిడ్స్ స్టార్ విభాగంలో ఎంపిక అయినారు. అదేవిధంగా భవిష్యత్తులో జరగబోయే కార్యక్రమాలకు చిన్నారికి ఆహ్వానము ఉంటుందని, మదర్ ఇండియా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ ప్రతినిధులు బ్రాజ్ కిషోర్, పి.సురేష్ బాబు, పి.అరుణ కుమారి, డి.స్వప్న-మహేష్‌లు, తోట సుధారాణి తెలియజేశారు. అంతేకాక ఇంత చిన్న వయసులోనే ఇంత పెద్ద అవార్డుని సొంతం చేసుకొని బెల్లంపల్లికి ఎంతో మంచి పేరు తీసుకొస్తున్న అయాన్ తాజ్‌ని పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, బెల్లంపల్లి వాసులు అభినందనలు తెలియజేశారు.

## ప్రమాద రహిత సింగరేణికి కృషి చేయాలి

నస్పూర్, ప్రభాతవార్త



ఉద్యోగులు పని స్థల్లాలో రక్షణ సూత్రాలు విధిగా పాటిస్తూ ప్రమాద రహిత సింగరేణికి కృషి చేయాలని ఎస్సార్పీ 3,3ఏ గని డిప్యూటి జనరల్ మేనేజర్ ఎస్.సంతోష్ కుమార్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ 3,3ఏ గనిలో భద్రత అవగాహన డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గని డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్.సంతోష్ కుమార్ మాట్లాడుతూఉద్యోగులు ప్రతి క్షణం వ్యక్తిగత భద్రత పాటిస్తూ, పని స్థలాల్లో వ్యక్తిగత రక్షణ పరికరాలు ఎల్లప్పుడు ధరించి, ఎల్లవేళలా అప్రమత్తతో ఉండాలన్నారు. నా భద్రత నా బాధ్యత-నాభద్రతే నా కుటుంబ భద్రత నే సూత్రాన్ని పాటించాలన్నారు. ప్రమాదాలను తగ్గించుటకు, సురక్షిత పని విధానాలు, పద్ధతులు అమలుపై ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉద్యోగులు రక్షణ చర్యలు పాటించేలా మానిటర్లు, ఇంప్లిమెంటర్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేనేజర్ చంద్ర మూర్తి, డివైఎస్ఈ కామేశ్వర్ రావు, డివైఎస్ఈ(ఈ అండ్ ఎం) వై. ప్రేమ్ కుమార్, వెంటిలేషన్ ఆఫీసర్ కె. అరుణ్ కుమార్, ఇంజనీర్ సాయి శ్రావణ్, సీనియర్ అండర్ మేనేజర్ కె.పూర్ణచందర్, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్స్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## టాక్రే బిక్కు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటా

... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :



సిర్పూర్ మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన నిరుపేద రైతు టాక్రె బిక్కు వారం రోజుల క్రితం పిడుగుపాటుకు గురై మృతిచెందారు. ఈ విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10 వేలు తక్షణ సహాయం కింద ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిక్కు నలుగురు పిల్లలను చూస్తే బాగా బాధేస్తుందని వారి కోసం ప్రభుత్వం ద్వారా 5 లక్షలు మరియు ఇల్లు మంజూరు చేసే విధంగా చూస్తానని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్మన్ కార్ తుకారాం, ఇఫాత్ హుస్సేన్, జెల్ల అశోక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పై అవగాహన సదస్సు

నస్పూర్, ప్రభాతవార్త



శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6గనిపై శనివారం నాభద్రత నా బాధ్యత, నా భద్రతే నా కుటుంబ భద్రత అనే అంశం పై రక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గని మేనేజర్ ఈ.తిరుపతి మాట్లాడుతూ ఉద్యోగులు పని స్థలాల్లో రక్షణ పరికరాలు విధిగా ధరించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి కే.శ్రీనివాస్, డిప్యూటీ మేనేజర్ మగ్గి కొమురయ్య, వెంటిలేషన్ ఆఫీసర్ రామ్ నర్సయ్య, ఇంజనీర్ ఆర్.మహేష్, సర్వే ఆఫీసర్ ఎస్పీ వర్మ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు ఇప్ప భూమయ్య, అడ్డు శ్రీనివాస్, జి.లక్ష్మీనారాయణ, పొగాకు రమేష్, అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

ప్రభుత్వ దవాఖానాల్లో వైద్య సేవలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తుందని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నోస్టిక్స్ సెంటర్, రేడియాలజీ హబ్‌ను జడ్పీటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బయట ప్రైవేటు కేంద్రాల్లో వేల రూపాయలు వచ్చింది పరీక్షలు చేసుకోవద్దని సూచించారు. అంతకుముందు టీ-డయాగ్నోస్టిక్స్ సెంటర్, రేడియాలజీ హబ్ విస్తరణ సేవలు భాగంగా వీడియో కాన్ఫరెన్స్‌లో ఆరోగ్య శాఖ, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావుతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్యుల దినోత్సవంను పురస్కరించుకొని డాక్టర్లను



శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరిగెల మల్లికార్జున్, రెబ్బెన ఫాక్స్ చైర్మన్ సంజీవ్, డీఎంహెచ్ఓ రామకృష్ణ సూపరింటెండెంట్ స్వామి, వైస్ ఎంపిపి పెంటయ్య, సర్పంచ్లు భీమేష్, శ్రీనివాస్, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :

సిర్పూర్ మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సుమలతకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ. 60 వేల చెక్కును సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుకారాం ఇఫాత్ హుస్సేన్,జెల్లా అశోక్, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ డే, ఎయిమ్స్ ఆసుపత్రి డాక్టర్‌లకు సన్మానం

**భువనగిరి, ప్రభాతవార్త :**

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఎయిడ్స్ బీబీ నగర్ ప్రొఫెసర్ వికాస్ బాటియా, ఎయిడ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డా.నీరజ అగర్వాల్, హెచ్‌వోడీ సీఎంఎఫ్ఎమ్ ప్రొఫెసర్ డాక్టర్ నితిన్, అశోక్ జాన్ డీన్, ఎయిమ్స్ బీబీ నగర్ ప్రొఫెసర్ డా.సంగీత, సంపత్, డా.కళ్యాణి, సూర్య ధనలక్ష్మి, అడిషనల్ ప్రొఫెసర్ డా.ఎస్.ఆర్.శ్యామల, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రో బయోలజీ డా.కల్పన, అసోసియేట్ ప్రొఫెసర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియోలజీ డా.సాయి కృష్ణ, హెచ్‌వోడీ డిపార్టుమెంట్ ఆఫ్ సైకియాట్రీని సన్మానించారు. అధ్యక్షులు పడమటి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ .. ఎయిమ్స్ అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పలుగుల ఆగేశ్వరరావు, కోశాధికారి నీమురము అశోక్‌కుమార్, అసిస్టెంట్ గవర్నర్ చెన్ను లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శులు కరిపే నర్సింగ్‌రావు, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్, ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

**భువనగిరి, ప్రభాతవార్త :**

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ మరియు ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నాక్ ప్రమోద్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ .. వైద్యులు అంటే దేవులతో సమానం అని అలాంటి వైద్య వృత్తిలో ఉంటూ వారి ప్రాణాలు లెక్క చేయకుండా పణంగా పెట్టి రాత్రి పగళ్ళు అహర్నిశలు ప్రజల ప్రాణాలను కాపాడే దేవుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్‌కుమార్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వాగాని శ్రీధర్‌గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు,



ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాల్వేరు ఉపేందర్, అమనతుల్ల కాల్య నాగరాజు, గ్యాస్ చిన్న, నాకోటి రాము, సిరికొండ శివ, రాము, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా గ్రామీణ వైద్యులను సన్మానించిన జర్నలిస్ట్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**




డాక్టర్స్ డే సందర్భంగా శనివారం తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కృష్ణయ్యను, గ్రామీణ వైద్యుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు పెండెం రవిని రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షుడు ఉప్పల రమేష్ ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 24 గంటలు గ్రామీణ ప్రాంతాల్లో ఉండి పేద ప్రజలకు సేవలు అందించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు బొడ్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అజయ్‌కుమార్‌కు ఘన సన్మానం

**భువనగిరి, ప్రభాతవార్త :**



డాక్టర్స్ డే సందర్భంగా ప్రముఖ సర్జన్ డాక్టర్ అజయ్‌కుమార్‌ను రజక కులస్తులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భువనగిరి పట్టణంలో ఒక పెద్ద హస్పిటల్ నిర్మించి అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్‌లను ఏర్పాటు చేసి 24 గంటలు వైద్య సేవలు అందిస్తూ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలే కాకుండా బీద ప్రజలకు అడగా నిలుస్తూ ఆధ్యాత్మికంగా అనేక సేవలు అందస్తూ అందరికి డాక్టర్ అజయ్‌కుమార్ అభినందనీయుడని అన్నారు. అలాగే మరెన్నో సేవలు అందిస్తూ అందరికి అండగా ఉండాలని కోరారు. ఈకార్యక్రమంలో చల్లగురుకుల రఘుబాబు, రత్నాపురం శ్రీశైలం, నీలం రమేష్, నీలం లక్ష్మీనారాయణ, రత్నాపురం పద్మ, రత్నాపురం నరసింహా, తునికి విజయ్, నీలం సత్యం, ముదిగొండ గణేష్, దోసపాటి కిరణ్, రత్నాపురం విక్రం, రాచమల్ల శ్రీనివాస్, సిరిపురం సత్తయ్య, తునికి దశరథ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలకు భూమిని కేటాయించాలి

**వేములపల్లి, జూలై 1 ప్రభాతవార్త**

మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామంలో సర్వే నంబర్ 187, 188, 196లోగల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాల కోసం కేటాయించి, అర్హులైన పేదలను గుర్తించి పట్టాలు అందించి ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఎ జూలకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం అగామోత్కూర్ గ్రామంలోని ప్రభుత్వ భమ్మిని ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఈనెల 3న సోమవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో పార్టీలకతీతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలను గుర్తించి వెంటనే పట్టాలు అందించి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్వంత ఇంటి స్థలం ఉన్నవారందరికీ ఇంటి నిర్మాణానికి అవసరమైన రూ.5లక్షలు మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతున్నారు. ఈవిషయమై



అధికారులతో చర్చిస్తామని తెలిపారు. పేద ప్రజలకు ఇండ్ల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, సుతాని శ్రీను, బంటు రాజు, కోల నాగయ్య, విష్ణు, ప్రశాంత్, మధు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు

**అడ్డగూడూరు 01 ప్రభాతవార్త**

రైతు శ్రేయస్సు సహకార సంఘాల ప్రధాన ధ్యేయమని పిఏసిఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం ఆ సంఘం 101వ అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకోని మండల కేంద్రంలోని కార్యాలయ ఆవరణలో పిఏసిఎస్ చైర్మెన్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ ఎరువులను విక్రయిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు నర్సిరెడ్డి, భిక్షం, సొసైటీ సిఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి ఎంపి ఆర్థికసాయం

**శాలిగౌరారం 01 ప్రభాతవార్త**

మండలంలోని వల్లాల గ్రామంలోని కనకదుర్గ గుడి నిర్మాణానికి భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో లక్ష రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడి నిర్మాణానికి అయ్యే ఖర్చు నేను ఇస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాములుగౌడ్, చిన్న పెద్ద రాములుగౌడ్, రమేష్, ప్రశాంత్, దామోదర్, గోపికృష్ణ, గోపి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన వేముల ప్రమీల, పల్లెపాటి ఉషారాణి, మల్కాపూర్ గ్రామానికి చెందిన మాడోత్ అస్లీ, రాంపూర్ తండాకు చెందిన పానుగోతు బుజ్జి, దయ్యం బండ తండా వాంకుడోత్ రవి, వాంకుడోత్ లింగ, రుస్తాపూర్ గ్రామానికి చెందిన కళ్యాణి, మాదాపూర్ గ్రామానికి చెందిన కోడూరు కొమరయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు భాస్కర్ నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీరారెడ్డిపల్లి బాల సంఘం చైర్మన్‌గా జక్కుల కృష్ణయ్య ఏకగ్రీవ ఎన్నిక

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శనివారం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం చైర్మన్‌గా బీజేపీ అభ్యర్థి జక్కుల కృష్ణయ్య యాదవ్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణి వెంకటేష్ యాదవ్, మాజీ చైర్మన్ బిట్ల లక్ష్మీనరసింహారెడ్డి, పాల ఉత్పత్తిదారులు తునికి మల్లారెడ్డి, ఎండపల్లి అంజిరెడ్డి, తాటికొండ నరసింహులు యదవ్, గుర్రాల నారాయణ, తేలు నర్సింలు, రెడ్డబోయిన శ్రీను, జీలు మల్లేశం, తాడికొండ ఐలయ్య, తాడికొండ కనకయ్య, జక్కుల వేమరాజు, పార్వతి శ్రీశైలం, బీజేపీ బూత్ అధ్యక్షులు తాటికొండ నరసింహులు, బీజేపీ మండల నాయకులు కానుగంటి భాస్కర్ యాదవ్, కొంతం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## కుంటాల జలపాతాన్ని సందర్శించిన ఆసిఫాబాద్ జడ్జి

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని కుంటాల జలపాతాన్ని ఆసిఫాబాద్ జడ్జి ఎంవి రమేశ్ ఫ్యామిలీతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా ఆసిఫాబాద్ జడ్జి మాట్లాడుతూ కుంటాల జలపాతం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, ఈ కుంటాల జలపాతానికి ఎంతో దూరం నుంచి ఎక్కడెక్కడ నుంచే టూరిస్టులు వస్తూ ఉంటారు. చూడడానికి ఎంతో ఆనందకరంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా ఈ జలపాతాన్ని ఇంకా అందంగా తీర్చిదిద్దాలని అన్నారు.

## జిల్లాకే ఆదర్శంగా బోథ్

### గ్రూప్-4 అభ్యర్థులకు అన్నదానం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలో శనివారం నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షకు సుమారు 1500 మంది హాజరయ్యారు. దూర తీరా ప్రాంతాల నుంచి పరీక్షలు రాయడానికి వచ్చిన జనానికి మండలంలోని స్వచ్ఛంద సేవ సంస్థల ద్వారా ఆయా సెంటర్ల వద్ద భోజన సదుపాయాలు కల్పించి ఎలాంటి లోటు జరగకుండా చూశారు. ఏ జిల్లాలో ఎక్కడ చేయని విధంగా వివిధ సేవలతో ముందుకు వస్తూ మేమున్నాం అంటూ భరోసా కల్పిస్తున్న సేవ సంస్థలు జిల్లాకే ఆదర్శంగా నిలుస్తున్నాయి.

## డాక్టర్ల సేవలు మరవలేనివి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



కరోనా లాంటి విపత్కర సమయంలో డాక్టర్లు చేసిన సేవలు మరువలేనివని ఇంద్రవెల్లి బీఎస్పీ మండల అధ్యక్షుడు పెందూర్ అంకుష్ భీం ఆర్మీ ఖానాపూర్ నియోజక వర్గ అధ్యక్షుడు దత్త పరత్వాగ్‌లు అన్నారు. శనివారం జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లను శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యులు ఏజెన్సీ ప్రాంతాలలోని మారుమూల గ్రామాల్లో వైద్య సేవలను అందిస్తు ఆరోగ్య వంతమైనన సమాజాన్ని నిర్మించడానికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వంచిత్ బహుజన అఘాడి మండల అధ్యక్షుడు సొన్ కాంబ్లే బాబాసాహెబ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, హెల్త్ సూపర్‌వైజర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మురికి కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన పూర్తి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని అబ్దుల్లా చౌక్‌లో గల ప్రధాన భారీ మురికి కాలువలో నిల్వ అయిన వ్యర్థాలను శనివారం జేసీబీ సహాయంతో పారిశుధ్య సిబ్బంది తొలగించారు. ప్లాస్టిక్, ఇతరాత్ర వ్యర్థాల కారణంగా నీరు అగిపోగా విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సత్వరమే స్పందించి ముమ్మరంగా పనులు చేయించారు. వైస్ చైర్మన్ జహీర్ రంజానితో కలిసి పనులను పర్యవేక్షించిన ఆయన సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## బీసీలను సింహాసనం ఎక్కించేది బీఎస్పీ మాత్రమే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాజ్యాధికారంలో బీసీలకు వాళ్ల వాటాను వాళ్లకు అందించే ఏకైక పార్టీ బీఎస్పీ పార్టీ అని జిల్లా అధ్యక్షులు గడుగు మహేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ రిజర్వేషన్ పోరాటాల సమితి అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని డీఎస్పీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బీసీ రిజర్వేషన్ పోరాట సమితి ఉత్తర తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జి పల్లె ప్రశాంత్‌గౌడ్ మాట్లాడారు. దేశంలో 52 శాతానికి పైబడి ఉన్న బీసీలను అగ్రకుల బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు సామాజికంగా ఆర్థిక, రాజకీయ రంగాలలో 75 సంవత్సరాల నుంచి మోసం చేశారని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రత్నపురం రమేశ్, లక్ష్మీకాంత్, జంగు బాపు, ప్రేమకళ, రావుల పోచన్న, చత్రపతి, అరవింద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మిషన్ల గడుపు పెంపు

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

ఇంటర్మీడియెట్ రెగ్యూలర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల గడువు జూలై 25వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బోర్డు సెక్రటరీ ఆదేశాలు మేరకు కళాశాలల్లో సకాలంలో అడ్మీషన్ల ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ, 32 ప్రభుత్వ రంగ మరియు 5 ప్రైవేటు జూనియర్ కళాశాలలు గుర్తింపు పొందినవని, అన్ని కళాశాలలు బోర్డు నిబంధనలు మేరకు అడ్మీషన్లు నిర్వహించాలని తెలిపారు. రెగ్యూలర్ అడ్మీషన్లకు టిసి అవసరనిరని స్పష్టం చేశారు. ఆన్‌లైన్‌లో అడ్మీషన్ నమోదూ చేసుకున్న విద్యార్థుల ఫోటో, సంతకాలు మరియు అన్ని వివరాలు సకాలంలో నమోదు చేయాలని అన్నారు. ప్రథమ సంవత్సరంలో అడ్మీషన్ పొందిన వారికి సైతం తరగతులు నిర్వహించాలని సూచించారు.

## ప్రశాతంగా గ్రూప్-4 పరీక్ష

ఆసిఫాబాద్ రూరల్ ,ప్రభాతవార్త :

గ్రూప్ -4 పరీక్షను జిల్లా కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. శనివారం జిల్లాలోని 33 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన గ్రూప్ -4 పరీక్షలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా టీఎస్‌పీఎస్సి ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారుల పగడ్బందీగా నిర్వహించారు. గతంలో జరిగిన పేపర్ లీకేజిలను దృష్టిలో ఉంచుకొని అధికారులు పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రంలో ప్రతీ అభ్యర్థిని క్షుణంగా పరిశీలించి లోపలికి పంపించారు. కుమం భీం జిల్లా వ్యాప్తంగా గ్రూప్ -4 పరీక్షకు 8251 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఉదయం నిర్వహించిన పేపర్ 1కు 7245 మంది అభ్యర్థులు హాజరు కాగా 1006 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు, అదే విధంగా మధ్యాహ్నం నిర్వహించిన పేపర్-2కు 7198 మంది హాజరయ్యారని , 1053 అభ్యర్థులు గైర్హాజరు అయ్యారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఎటువంటి సమస్యలు రాకుండా మౌలిక వసతులు కల్పించారు.



ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## రైతులు ఎవరు పంట రుణాలు చెల్లించొద్దు

### -అధికారంలోకి వచ్చాక రూ.2లక్షల రుణమాఫీ

### -కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఎండి సద్దాం

నేరడిగొండ, ప్రభాతవార్త:



రైతులెవరూ బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాలు పైసా కూడా చెల్లించొవద్దని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ అధికార ప్రతినిధి ఎండి సద్దాం అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.2లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేస్తోందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందన్నారు. ఇప్పటి వరకు రైతులకు రుణమాఫీ చేయలేదని, రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని తెలిపారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం

బోథ్, ప్రభాతవార్త:



మండలంలోని సొనాల గ్రామంలోని వివేకానంద పాఠశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఒరుగంటి ఇస్తారి మాట్లాడుతూ వైద్యుల యొక్క గొప్పతనాన్ని వైద్యుల చేస్తున్నటువంటి సేవలను విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహిక, సౌమ్య, యోగిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## మనమరాలకి జోల పాట

బోథ్, ప్రభాతవార్త:



మండలంలో నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షలు రాయడానికి వేల సంఖ్యలో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు శనివారం హాజరయ్యారు. ఆదిలాబాద్ జిల్లా టైలర్స్ కాలనీకి చెందిన అబ్దుల్ ఫిరోజ్ తన కూతురు మండలంలోని వాగ్దేవి కాలేజీలో పరీక్ష కేంద్రంలో పరీక్ష రాయడానికి వెళ్లగా రోడ్డు పక్కనే ఉన్న ఒ మామిడి చెట్టుకి ఉయ్యాల కట్టి కూతురు బిడ్డ తన మనుమరాలిని ఆడిస్తూ జోల పాటలు పాడుతూ నిద్ర పుచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

సిర్పూర్ (టి) ,ప్రభాతవార్త :

సిర్పూర్(టి) మండలంలోని వేంపల్లి గ్రామానికి చెందిన గుర్లె భీంరావు పది రోజుల క్రితం ప్రమాదశాత్తు భవనంపై నుండి పడి మృతిచెందాడు. బాధిత కుటుంబాన్ని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందించారు.

# అనిల్ కుటుంబానికి అండగా ఉంటా

## ...నేనావత్ కిషన్‌నాయక్

దేవరకొండ,1జులై,(ప్రభాతవార్త):



మండలంలోని గన్యానాయక్ తండా గ్రామ పంచాయితీకి చెందిన నేనావత్ చిన్ననాయక్ కుమారుడు నేనావత్ అనిల్ శుక్రవారం రాత్రి మాల్‌వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.శనివారం అఖిలభారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ,టిపిసిసి సభ్యులు నేనావత్ కిషన్‌నాయక్ అనిల్ దినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడు అనిల్ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చి మనోధైర్యం కల్పించారు.తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కిషన్‌నాయక్ వెంట నేనావత్ గోపినాయక్; రాజవర్ధన్,రమేష్, కిషన్,సీతారాం, చందు, తదితరులు ఉన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

బీబీనగర్, జూలై 1 (ప్రభాతవార్త




రక్_దానం ప్రాణదానంతో సమానమని టోల్ ప్లాజా జిఎం తేజో నిధి అన్నారు. అజాద్గా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం బీబీనగర్ మండలం గూడూరు టోల్ ప్లాజా వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు టోల్ ప్లాజా సిబ్బంది, వాహనదారులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్ సుదీర్, సిబ్బంది తదితరులున్నారు.

# రోటరీకీల్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

బీబీనగర్, జూలై 1 (ప్రభాతవార్త



రోటరీకిల్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీనగర్ ఎయిమ్స్ ప్రొఫెసర్ వికాస్ బాటియా, ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ.డా॥నీరజ్ అగర్వాల్, హెచ్‌ఓడి సిఎం ఎఫ్‌ఎం ప్రొ.డా.కల్యాణ్ సూర్య, ధనలక్ష్మీ అడిషనల్ ప్రొ.శ్యామ్, మైక్రో బయాలజీ డా॥కల్పన, అసోసియేట్ ప్రొఫెసర్ డీపార్ట్మెంట్ ఆఫ్ ఫిజియాలజీ డా॥సాయికృష్ణ, హెచ్‌ఓడి డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకియాట్రిలను ఘనంగా సన్మానించారు. అధ్యక్షులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, కార్యదర్శి పలుగుల ఆగేశ్వర్‌రావు, కోశాధికారి నీమురమ్ అశోక్‌కుమార్, అసిస్టెంట్ గవర్నర్ చెన్న లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గేదే మృతి

జాజిరెడ్డిగూడెం 01 (ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో గేదే మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో చోటు చేసుకుంది. సీతారాంపురం గ్రామానికి చెందిన సుంకరి వెంకన్న గేదే మేత మేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడిక్కడే మృతి చెందింది. గేదే విలువ సుమారు రూ.60,000 ఉంటుందని రైతు తెలిపారు.

# ఐటిడిపి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా సాయిగౌడ్

చందంపేట,1జులై,(ప్రభాతవార్త):



తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచనతో దేవరకొండ నియోజక వర్గం చిత్రియాల గ్రామానికి చెందిన సాయిగౌడ్ జూలూరు ఐటిడిపి తెలంగాణ రాష్ట్ర కమిటి రాష్ట్ర కార్యదర్శిగా నియమిత ులయ్యారు.ఐటిడిపి రాష్ట్ర అధ్యక్షులు హరికృష్ణ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటిలో అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర కమిటికి సాయిగౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా సారంగుల నర్సయ్య

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన సారంగుల నర్సయ్య ఎన్నికయ్యారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్ల సంక్షేమ కోసం పాటు పడుతానని సంఘ నియామవళి ప్రకారం నడుచుకుంటానని తెలిపారు. ప్రభు త్వం వెంటనే హెల్త్ కార్డులు అమలుపరచాలని, ఒకటవ తేదిన పెన్షన్లు చెల్లించాలని రెండవ పిఆర్సి కమిటీ నియమించాలని రెండు డిఏలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతరామయ్య, జిల్లా అధ్యక్షులు రవిందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, కోశాధికారి హామీద్‌ఖాన్, మందడి పద్మారెడ్డి, తిరుమలగిరి మండలశాఖ అధ్యక్షులు సుదర్శన్‌రావు, కార్యదర్శి నర్సయ్య, కోశాధికారి వందిరి సత్యనారాయణ, రాములు, వంగాల నర్సయ్య, కాకి వెంకటరెడ్డి, కృష్ణమాచారి, జిల్లా మరియు మండల కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్ వందనను సన్మానించిన ఆరోగ్య సిబ్బంది

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త



జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మల్లెల వందనను ఆరోగ్య సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ బిమ్యనాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, సుభద్ర, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి

దేవరకొండ,1జులై,(ప్రభాతవార్త):



నియోజకవర్గంలో 90శాతం ఉన్న మాదిగ,మాదిగ ఉప కులాలకు దళితబంధు పథకంలో వెయ్యి యూనిట్లు మంజూరు చేయించాలని టి ఎమ్మార్పిఎస్ దేవరకొండ నియోజక వర్గం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు శనివారం పట్టణంల ోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం ఇచ్చినవారిలో టి ఎమ్మార్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్‌మాదిగ,చిత్రం ప్రదీప్,దర్శనం శివ,ఎర్ర విజయ్,చిత్రం ఏసోబు; కుక్కల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్ష

నకిరేకల్, జూలై 01 (ప్రభాతవార్త :

నకిరేకల్ మున్సిపాలిటిలో శనివారం నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష ప్రశాతంగా ముగిసింది. పట్టణంలో 10 సెంటర్‌లలో జరిగిన పరీక్షకు మొత్తం 2587 మందికి గాను ఉదయం పేపర్-1 పరీక్షకు 2112 మంది హాజరు కాగా 475మంది గైరుహాజరైనట్లు తహశీల్దార్ ప్రసాద్‌నాయక్ తెలిపారు. మధ్యాహ్నం పేపర్ -2 పరీక్షకు 2107 మంది హాజరు కాగా 480మంది గైరుహాజరైనట్లు తెలిపారు.

# టిడిపి బలోపేతం కోసం పని చేయాలి

నకిరేకల్, జూలై 01 (ప్రభాతవార్త :




టిడిపి బలోపేతం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి యాతాకుల అంజయ్య కోరారు. నకిరేకల్‌లోని వినాయక బంకెట్‌హాల్‌లో శనివారం జరిగిన జనరల్‌బాడి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం నకిరేకల్ పట్టణ నూతన కమిటి ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పసుపులేటి కృష్ణారెడ్డి, ఉపాధ్యాక్షులుగా వాలుగొండ వెంకటేశ్వర్లు, గాదగోని ఏడుకొండలు, ప్రధాన కార్యదర్శిగా యస్‌కే లతీఫ్, కార్యదర్శిగా రావిరాల నర్సింహ్మా, కోశాధికారిగా కస్తూరి మోహన్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంకు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి భువనగిరి పార్లమెంట్ కమిటి అధికార ప్రతినిధి నక్క రాంభనేష్‌ముదిరాజ్, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దొమ్మాటి సైదులు, నాయకులు అంతటి రాములు, నకిరేకంటి సతీష్, ఎర్ర అంజయ్య, చెంది సైదులు, మొలుగూరి సునీల్, నిమ్మల సైదులు తదితరులు ఉన్నారు

# విద్యకు ప్రాధాన్యత ఇస్తున్న బుసిరెడ్డి ఫౌండేషన్

పెద్దవూర, జూలై 1 (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల పరిధిలోని



పొట్టేవానితండా గ్రామంలోని ఐఐటినీట్‌లో ఆల్ ఇండియా 196ర్యాంక్ సాధించిన రమావత్ శివాజీ పై చదువుల కోసం ఇబ్బందిపడుతున్న వారి కుటుంబానికి అండగా రూ.20వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పొట్టేవానితండా సర్పంచ్ బాలవర్ది నాయక్, ఉపసర్పంచ్ దస్రు, రమావత్ వినోద్‌నాయక్, 5వ వార్డు బాలునాయక్, అశోక్‌నాయక్, రమేష్, పాల్తితండా, శ్రీనివాస్‌నాయక్, చిన్నాయిపల్లి సర్పంచ్ సంజీవరెడ్డి, తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, బుర్రి రాంరెడ్డి, కొంపల్లి ముస్తఫా, నెల్లికల్లు సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, సుంకిశాల సర్పంచ్ కెతావత్ జ్యోతిరామకృష్ణ, శ్రీనాథ్, వివి ప్రసాద్, కోటేష్, రమేష్, భాస్కర్‌రెడ్డి, లింగస్వామి, పాల్తీతండా శ్రీనివాస్‌నాయక్, ఫౌండేషన్ కోఆర్డినేటర్ లింగయ ఓయ, ఇన్‌చార్జి అశోక్ పలువురు పాల్గొన్నారు.

# బిజెపి అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటి ప్రచారం

తిరుమలగిరి 01 (ప్రభాతవార్త

బిజెపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి బిజెపి అనే కార్యక్రమంలో భాగంగా తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని బూత్‌లలో కర్ణాటక రాష్ట్రం నుంచి మహిళ సుధనారాయణ శర్మ, హర్షశర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దేశంలో నరేంద్రమోడీ సారధ్యంలో జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు దీనదయాళ్, మూల వెంకటరెడ్డి, కొండ సోమయ్య, ఈదునూరి జ్యోతి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, స్వామిరెడ్డి, మంజులరెడ్డి, బీరం లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూమి రైతులకు పట్టాలు ఇవ్వాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

భైంసా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తానూర్ మండలం మొగిలి గ్రామస్థులు నిరసనబాట పట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత 50-60 సంవత్సరాల నుంచి ఆ భూమిని సాగుచేసుకుంటూ, బ్రతుకుతున్నామని గతంలో ప్రభుత్వం తమకు ఇచ్చిందని, ఈ మధ్యకాలంలో జరిగినటువంటి గ్రామ సభలో కూడా సంబంధిత భూమికి పట్టాలిస్తామని గ్రామసభలో తీర్మాణం కూడా చేయడం జరిగింది. కానీ ఆ గ్రామంలో ఉన్నటువంటి ప్రజాప్రతి నిధులు, అధికార దుర్వినియోగానికి పాల్పడి, ఆ తీర్మాణం చేసినటువంటి పేర్లలో



అనర్హులైనటువంటి వాళ్లకి, పార్టీ కార్యకర్తలు అయినటువంటి వ్యక్తులకు అంటే సుమారు వారికి పది నుంచి 15 ఎకరాల భూమి ఉన్న వారికి ఈ మిగతా భూమి ఇవ్వడానికి తీర్మాణం చేశారు. దీనికి నిరసనగా వారు ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని తెలిపారు. ఆ భూమిని ఒకవేళ భూమి ఉన్నటువంటి వాళ్లకు భూమి ఇస్తే మా దగ్గర ఒక్కగుంట భూమి కూడా ఉండదని మా కుటుంబం వీధిపాల వుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి నిరసనకు కాంగ్రెస్ పార్టీ ముధోల్ నియోజకవర్గ ఇంచార్జి శిందే ఆనంద్‌రావు పటేల్ సంపూర్ణ మద్దతు తెలియజేసి, మీ వెంట ఉంటామని భరోసా నిచ్చారు. రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

**-శ్రీరాంపూర్ జీయం బి.సంజీవ రెడ్డి**

**-104 శాతం ఉత్పత్తి సాధించిన శ్రీరాంపూర్ ఏరియా**

నస్పూర్, ప్రభాతవార్త

సింగరేణి ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీరాంపూర్ ఏరియా జీయం బి.సంజీవ రెడ్డి కోరారు. శనివారం శ్రీరాంపూర్ జీయం కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జూన్ నెలలో శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ ఉపరితల గనులు 104 శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యోగులు విధిగా స్వీయ భద్రతా నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో శిరస్త్రాణం ధరించాలన్నారు. గత నెలలో స్వచ్ఛత పక్వడా, హరితహారం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన సింగరేణి సంబురాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. హరిత హారంలో భాగంగా 60 హెక్టార్ల స్థలంలో మొక్కలు నాటడానికి అన్ని




ఏర్పాట్లు చేసినట్లు, సింగరేణి నర్సరీలో 9లక్షల మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. త్వరలో కోటి రూపాయల వ్యయంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి, రోజుకు 25 మెట్రిక్ టన్నుల చెత్త ప్రాసెస్ చేయడం ద్వారా ప్లాస్టిక్ టైల్స్, ఎరువులు తయారు చేస్తామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సింగరేణిలో బదిలీ వర్కర్ కేటగిరిలో పని చేస్తున్న మహిళలను అవసరాన్ని బట్టి అండర్ గ్రౌండ్‌లో పని చేయించడానికి ఇటీవల సర్క్యూలర్ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డీజీయంలు అరవింద రావు, శివ రావు, చిరంజీవులు, సీనియర్ పీఓ పి.కాంతరావు పాల్గొన్నారు.

## కడెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం, ప్రభాతవార్త :



కడెం మండలంలోని లింగాపూర్, సారంగాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే ఆజ్మీర రేఖా శ్యాం నాయక్ పర్యటించి పలు బాధిత కుటుంబాలను పరామర్శించి పలువురికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం దోస్తునగర్‌లో పల్లె పల్లెకు రేఖక్క కార్యక్రమంలో భాగంగా దోస్తునగర్‌లో పర్యటించి అక్కడి గ్రామస్థులతో మాట్లాడారు. అక్కడ నెలకొన్న పలు సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి ఆవిష్కరించారు. కడెంలో ఇటీవల చిన్న బెల్లాల్ వద్ద రోడ్డు ప్రమాదంలో కడెంకు చెందిన సయ్యద్ సమీ, మొహమ్మద్ జిహాన్ యువకులు మృతిచెందారు. పిట్టల లక్ష్మణ్ కూతురు అనూష వారం రోజుల క్రితం పసిరికలతో మరణించిన విషయం తెలుసుకుని శనివారం రోజు వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారివెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జొన్నల చంద్రశేఖర్ గుప్త, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, రైతు సమితి మండల అధ్యక్షులు జీవన్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ రఫిక్, ఆత్మ కమిటి చైర్మెన్ సతీష్, సర్పంచ్‌లు మేకల రాజారెడ్డి, ఎంపిటిసి కట్ల సాగర్ సింధూజ, నాయకులు ఆకుల లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

## సీడ్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని సావర్గామ్ గ్రామంలో భీంజి శ్రీలక్ష్మీ సీడ్స్ అనే ప్రయివేట్ ఫర్టిలైజర్ షాపును ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు అండగా ఉండాలని, అలాగే వ్యాపారంలో మంచి స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఈసందర్భంగా షాపు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుని భీంజి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ సజన్, మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల భోజన్న, బీఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, తేజాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నేరడిగొండ, బోథ్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండలం జామ్ గురుకుల పాఠశాలలో గ్రూప్ 4 పరీక్ష కేంద్రాన్ని నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు.



సీఐ మాట్లాడుతూ 144 సెక్షన్ అమల్లో ఉందని, చుట్టుపక్కల జిరాక్స్ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాలను మూసివేయించినట్లు తెలిపారు. పేపర్ 1, పేపర్ 2 పరీక్ష జరుగుతున్న నేపథ్యంలో పరీక్ష కేంద్రాలను ఎస్సై పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. పరీక్ష అయిన అనంతరం ఓఎంఆర్ షీట్లు తరలించే క్రమంలో జాగ్రత్తలు తెలియజేశారు. ఆయనవెంట ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, సిబ్బంది మనోజ్ కుమార్, వినోద్, లత తదితరులు ఉన్నారు.

## వైద్యులను సత్కరించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మార్చడంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రిమ్స్‌లో విధులు నిర్వహిస్తున్న పలువురు వైద్యులను శనివారం ఆయన ఘనంగా సత్కరించారు. వైద్యులను శాలువా, పుష్పగుచ్ఛలతో సత్కరించి వారు అందిస్తున్న సేవల పట ప్రశంసలు కురిపించారు. ఈమేరకు ఎమ్మెల్యే జోగురామన్న మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో వైద్యం అందిస్తూ వారిని వ్యాధుల బారి నుంచి కాపాడుతున్న వైద్యుల సేవుల ప్రశంసనీయమన్నారు. ఎమ్మెల్యేతో పాటు పట్టణ అధ్యక్షులు అలాల అజయ్ దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్, జిల్లా నాయకులు రాజన్న పాల్గొన్నారు.

## ఇక నుంచి ఒక్క వందకు 134 రక్త పరీక్షలు

**- ఎమ్మెల్యే జోగురామన్న**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ప్రజలందరికీ నాణ్యమైన వైద్యం అందిస్తూ వారి ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యతను ఇస్తోందని, అందుకు అనుగుణంగానే సర్కార్ దవాఖానల్లో అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా నూతన సంస్కరణకు శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రేడియాలజీ ల్యాబ్‌ను శనివారం ఎమ్మెల్యే లాంచనంగా ప్రారంభించారు. తెలంగాణ డయోగ్నొస్టిక్స్ ద్వారా ఇప్పటికే 54 రకాల పరీక్షలను ఉచితంగా చేస్తుండగా పరీక్షల సంఖ్యను 134 పెంచుతూ అందుకు అవసరమైన సదుపాయాలను, పరికరాలను అందుబాటులోకి తెచ్చారు. ఈకార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ అశోక్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదోద్దీన్, దుర్గం శేఖర్ తదితరులు పాల్గొన్నారు,

## మంచిర్యాల ఎక్స్‌రోడ్‌లోని బస్టాండ్‌ను మార్చాలి

**- భైంసావైపు వెళ్లే వాహనాలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు - ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :





నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల బస్టాండ్ వద్ద ప్రతీ నిత్యం వాహనాలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని, భైంసావైపు వెళ్లే వాహ నాలు ఆపే బస్టాం డ్‌ను మార్చాలని ట్రాఫిక్ ఎస్సై దేవెంధర్‌రెడ్డి శనివారం రోజు మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్సై, సిబ్బందితో కలిసి ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాన్ని, ఫుట్‌పాత్‌ను మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్‌తో కలిసి పరిశీలించారు. అలాగే నిర్మల్ డిపో మేనేజర్‌కు ఈ విషయమై భైంసావైపు వెళ్లే వాహనాలు ఆగే బస్టాండ్‌ను మార్చాలని కోరడం జరిగిందని తెలిపారు.